www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 31, ఆగస్ట్ 2024 పేజీలు: 04

## అంచెలంచెలుగా ఎదిగి..

# నేడు పదవీ విరమణ

### పేదోడి నుంచి ఉన్నత స్థాయి వరకు పొందిన బొందు సూర్యనారాయణ చీఫ్ ఇంజనీరింగ్..



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ ఆగస్టు 30:

చదువుకుంటే సాధించలేనిది మరొకటి ఉండదని దృఢ సంకల్పంతో పేదోడిగా ఉండి నేడు ఉన్నతమైన పదవిలో రిటైర్మెంట్ కావడం ఎంతో సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి ఉద్యోగ బృందం, ఇబ్బంది పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు. భోందు సూర్య నారాయణ ఆంధ్రప్రదేశ్‌లో జన్మించడం జరిగింది. తన చిన్నతనం నుండే విద్య ను అవలంబించుకొని ఏదో సాధించాలని కృషి సంకల్పంతో మొట్టమొదటిసారిగా ఏపీ ఎస్‌సిబి (ఏఈ)గా దుగ్గిరాలలో పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. అంతటితో ఆగకుండా ఎన్నో ఉన్నతమైన పదోన్నతులు పొందుతూ నేడు ఎస్ఎల్‌బిసి ఎడమ గట్టు పవర్ హౌస్ సీఈగా పదవి విరమణ పొందుతున్నందుకు నాకెంతో సంతోషంగా ఉందని శుక్రవారం నేటి ఫోకస్ న్యూస్‌తో తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి సద్గుణ భావాలు ఉండి పదిమందికి మేలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని, అలాంటప్పుడే పేరు ప్రతిష్టలు తోపాటు మంచి గౌరవం పొందుతామన్నారు. వీలైతే ఒకరికి మిగతా 2లో..



### హస్మంత్‌పేట్ ఎస్సీ బస్తీవాసులకు

# హైడ్రా నోటీసులు

- బోయిన్ చెరువులోని గుర్రపు డెక్కన్ త్వరగా తొలగించాలి
- నోటీసుతో స్థానిక ప్రజలు అయోమయం
- నోటీసుతో అధైర్య పడొద్దు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా..
- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, వివిధ శాఖల అధికారులతో కలిసి, బోయిన్ చెరువును సందర్శించిన గద్వాల విజయలక్ష్మి..

వివరాలు 02లో..



### దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

# సమావేశం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు-ఆగస్టు 30:

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధిలోని తుపాకులగూడెంలోని చౌక్కారావు దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి గౌరవ నీటి పారుదల ఆయాకట్టు అభివృద్ధి శాఖల మంత్రి వర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శంలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ శాఖ, శిశు సంక్షేమశాఖల మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క, గార్లతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి అనంతరం మంత్రి గారితో మరియు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో కలిసి చౌక్కా రావు దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి సమీక్షలో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి, చెన్నూరు మిగతా 2లో..

# హస్మంత్ పేట్ ఎస్సీ బస్తీవాసులకు హైడ్రా నోటీసులు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-ఆగస్ట్ 30:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బోయిన్ చెరువును, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, వివిధ శాఖల అధికారులతో కలిసి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలకు ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా, చెరువులోని గుర్రపు డెక్కను త్వరగా తొలగించాలని, కార్పొరేటర్, వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరి అదే విధంగా వినాయక చవితి, వినాయక నిమజ్జనం పూర్తయ్యే వరకు జిహెచ్ఎంసి అధికారులు, వాటర్ వర్క్స్, పోలీస్, శాండిషన్, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించాలని గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

**హస్మంత్ పేట్ బస్తీవాసులకు ప్రభుత్వం అండ: గద్వాల విజయలక్ష్మి**

గత 40 సంవత్సరాలుగా హస్మత్ పేట్ నివాసం ఉంటున్న 125 మందికి నోటీసులు రావడంతో స్థానిక ప్రజలందరూ అయోమయానికి గుర్తై, నగరం మేయర్ గద్వాల విజయలక్ష్మి కి నోటీసులు చూపిస్తూ మాకు న్యాయం చేయాలని ఆమెను వేడుకున్నారు. స్పందించిన విజయలక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.ఇ చిన్నారెడ్డి, ఈ.ఈ గోవర్ధన్ గౌడ్, డి.ఈ బాలకృష్ణ, ఏ.ఈ అరవింద్ రావు, శ్రీకాంత్, శానిటేషన్ డి.ఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డి.ఈ స్వప్న, ఏ.ఈ మృదుల, అల్వాల్ పోలీస్ సిబ్బంది, అభయ్ రంజన్, రవి నాయక్, నరసింహారావు, శ్రీకాంత్ రెడ్డి, అరుణ, గోపిరెడ్డి, మరియు బస్తీ వాసులు గడ్డం నర్సింగ్ రావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దసరా లోపు పనులు పూర్తి కావాలి

- సీఎం ఊరిలో కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, ఆగస్టు 30:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులు ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్ లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్ల విస్తరణ, అండర్ డ్రైనేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్దీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనులకు సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని, కలెక్టర్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి, ఎనుముల వేమారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అంచలంచెలుగా ఎదిగి నేడు పదవీ విరమణ

(మొదటిపేజీ తరువాయి..)

చేయూతనందించాలి కానీ కిందికి దిగతార్చకూడదని తెలిపారు. పాతాళగంగ ఎడమ గట్టు పవర్ హౌస్ లో ర్రోజులు 22 సంవత్సరంలో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. శనివారం సూర్యనారాయణ చీఫ్ ఇంజనీరింగ్ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఉద్యోగస్తుల బృందం, సహ కుటుంబ సమేతంగా, సంబంధిత ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

# దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

రిజర్వాయర్లు పూర్తి చేస్తే 78 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందుతాయని అన్నారు, రిజర్వాయర్ల బునిర్వాసితులకు 40 కోట్ల కేటాయించాలని, ప్యాకేజీ 6 త్వరతీగతిన పూర్తి చెయ్యాలని మంత్రి గారికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజు, భూక్యా మురళీ నాయక్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రారామ్ రెడ్డి, నీటి పారుదల ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ నీటి పారుదల అధికారులు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జామ్ జామ్.. ట్రాఫిక్ జామ్..

**- బీరంగూడ నుండి కిష్టారెడ్డి పేట్ వెళ్ళే రోడ్ ట్రాఫిక్‌తో తలనొప్పిగా మారింది**

**అమీన్‌పూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి, సి.జగన్)- ఆగస్ట్ 30:**

బీరంగూడ గ్రీన్ ఫీల్డ్ చౌరస్తా నవ్యా చౌరస్తా నుండి ఇటు ఐలాపూర్ కమాన్ వరకు ప్రతిరోజు ఉదయం సమయంలో ట్రాఫిక్ జామ్ అవుతుంది. స్కూల్‌కి ఆఫీసులకు వెళ్లేవారు ట్రాఫిక్ జామ్ తో నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్ జామ్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు అని వాహనాలు కదలలేని పరిస్థితుల్లో వాహనదారులే స్వయంగా ట్రాఫిక్‌ని క్లియర్ చేసుకుంటున్నారు. కావున దయచేసి ఈ సర్కిల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.. కనీసం ఉదయం వేళల్లో ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ని ట్రాఫిక్ నియంత్రణ కోసం నియమిస్తే బాగుంటుంది అని ఇక్కడి వాహన దారులు చెబుతున్నారు.





## చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం పున నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

చిలుక నగర్ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మేకల శివారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్, శంకుస్థాపన మహోత్స కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంభు ప్రసాద్, బూర్గుల రమేష్ గౌడ్, జల్లి మోహన్, దేవసాని బాలచందర్, అంబటి జగదీష్, ఆర్ బలరాం, ఆడెపు అంజయ్య, శామీర్ పేట చంద్రయ్య, పాల్వంచ విఠల్, బోడ విద్యాసాగర్, పైడిపాల గౌరయ్య, దాసరి సిద్దయ్య, గోపాల్ రెడ్డి, పొట్లూరి నరసింహ, పారేపల్లి సాగర్, సంఘీ స్వామి యాదవ్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మరియు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఐపీఎస్ చేతుల మీదుగా ఆత్మీయ వీడుకోలు





### పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ ఆఫీసర్ జె.వెంకన్న గారికి ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ఆగస్టు 30

పోలీస్ శాఖలో గత 35సం,, లుగా హెూం గార్డ్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హెూమ్ గార్డ్ ఆఫీసర్ జె. వెంకన్న గారికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూూ% గారికి చేతులమీదుగా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.వెంకన్న గారు ప్రస్తుతం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో విధులు నిర్వహించడం జరిగింది. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS వెంకన్నకి మెమెంటో అందించి పూలమాల వేసి, శాలువా తో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, డోర్నకల్ సీఐ రాజేష్, డి.సీ.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సీసీ చంద్రకాంత్, ఎస్.పి డ్రైవర్ రమేష్, గన్ మెన్ యాకయ్య,సురేష్,హెూమ్ గార్డ్ సంపత్ ఉన్నారు.

# సెప్టెంబర్ 1న నిర్వహించే పద్మశాలి సమావేశాన్ని జయప్రదం చేయండి

### పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్...

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదశివపేట్ టౌన్ ) ఆగస్టు :30



సెప్టెంబర్ 1న ఆదివారం నాడు 11 గంటలకు చేనేత సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించే పట్టణ పద్మశాలి సమావేశంలోహెూఅన్ని కేరిల పద్మశాలి సంఘం పెద్దలు కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్లుగానే మన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కొరకు అడ్వాన్స్ చెల్లించడం జరిగిందని. విగ్రహాన్ని ఏ విధంగా నిర్మించాలని విషయాలపై చర్చించుటకు సమావేశం ఏర్పాటు చేయనైనదని అదేవిధంగా ఇటీవలహెూ ఎన్నికైన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగాహెూశ్రీవల్ల కాటి రాజ్ కుమార్ గారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. కుల బాంధవులు సకాలంనకు విచ్చేసి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయనహెూకోరారు.



## బోనకల్ శాంతి నిలయంలో సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు ఆగస్టు 30:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మల్లు నందిని విక్రమార్క లా తనయుడు యూత్ ఐకాన్,యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో శాంతి నిలయంలో దివ్యాంగుల ఆశ్రమంలో యువ నాయకులు యూత్ ఐకాన్ మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి యువ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దివ్యాంగ పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు,మరీదు శ్రీను,బిపీ నాయక్,గుగులోత్ రమేశ్,బంధం నాగేశ్వరరావు,పాసంగులపాటి కోటేశ్వరరావు,ప్రేమ్ కుమార్,వట్టికుంట కృష్ణయ్య,యువ నాయకుడు భద్రు నాయక్,సురేశ్, జనప్రియ కుమార్, దారెల్లి రాకేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజేయస్ పార్టీ ఖమ్మం జిల్లా కోర్డినేటర్ గా షేక్ సర్దార్ నియామకం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 30:

తెలంగాణ జన సమితి ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం నగరం లోని టీజెఎస్ నేత అయినటువంటి గొపగాని శంకర్రావు నివాసం లొ సెప్టెంబర్ 30 న జరిగే పార్టీ ప్లీనరీ ని ఉద్దేశి%శీ%చుకొని పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇటీవల పార్టీ అన్ని కమిటీ లు రద్దు అవడం తో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశం లొ పార్టీ సభ్యత్వాలు మరియు మండల కమిటీ, గ్రామ కమిటీ ల నిర్మాణానికై నియోజకవర్గాల కోఆర్డినేటర్ ల ను మరియు జిల్లా పార్టీ కోఆర్డినేటర్ గా షేక్ సర్దార్ ని ఆ పార్టీ ముఖ్య నేతలంతా ఎన్నుకున్నారు, తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జేఏసీ లొ కీలక పాత్ర, పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ కి ఎనలేని సేవలు చేయటం ఇవి అన్ని పరిగణలోకి తీసుకోని తనను జిల్లా పార్టీ కోఆర్డినేటర్ నియమించిన ప్రో. కోదండరాం కి జిల్లా ఇంచార్జ్ గొపగాని శంకర్రావు కి జిల్లా పార్టీ ముఖ్య నాయకులకు క్రతజ్ఞతలు తెలిపారు.



# బోగస్ ప్రచారాలను నమ్మొద్దు

### మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు మానికొండ వేంకటేశ్వర రావు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 30:



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభను కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న కొన్ని బోగస్ ప్రచారాలను, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మానికొండ వేంకటేశ్వర రావు, సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో మీడియా సమావేశం సంఘం నాయకులు మాట్లాడుతూ... మహాసభ ఎన్నికలను జాప్యం చేయడంలో గతంలో కొంతమంది పని కట్టుకొని వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి సంఘాన్నీ దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేయడం, కేసులు వేయడం వంటి జరిగాయని తెలిపారు. చివరగా సత్యమే గెలిచిందని అన్నారు. గతంలో మహాసభ పై కేసులు వేయడం తో ఎట్టకేలకు మహాసభనే గెలిచిందని ప్రెసిడెంట్ మానికొండ వేంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మనికొండ రమేష్, ట్రెజరెర్ హనుమంత్ రావు, జితేందర్, కొంతం సురేష్, జొన్నవాడ శ్రీకాంత్, కొరివి వేణుగోపాల్, మాడిగల వెంకటేశ్వర్లు, గట్టిరి సత్యనారాయణ, మహాసభ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్త కల్పన తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి నిర్మూలన కొరకు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్) ఆగష్టు 30

మండల కేంద్రంలోని గంజాయి నిర్మూలన కొరకు మాడుగులపల్లి మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి నార్కెట్ పల్లి - అద్దంకి రహదారి పై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఏ, డిపిఎం (ఎఫ్ ఐ)ఎస్ రామలింగయ్య పాల్గొని గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనార్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం బాషపాక చంద్రశేఖర్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఆర్.ఉషారాణి, సీసీలు లు నాగయ్య, సైదులు, స్వాగత్ రావు, మార్కెటింగ్ ఎస్సీ ఆర్ పి నాగలక్ష్మి, ఎంఎస్, వివోఏలు సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగి మురళిని పరామర్శించిన సిపిఐ నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 30:



బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన పోస్టల్ ఉద్యోగికి బోయినపల్లి మురళి ఇటీవల వ్యవసాయ భూమిలో పాముకాటుకు గురై ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందాడు. అనంతరం స్వగృహానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంపుల జయరాజు సిపిఐ నాయకులు కొంగర భాస్కరరావు, బోయినపల్లి బసవయ్య, సైదేశ్వరరావు పాల్గొన్నారు.

## పామిరెడ్డిపల్లి ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ





**-ఒక్కో కుటుంబానికి 25 వేల చొప్పున 50,000 అందజేత**

**-కుటుంబంలో అర్హులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉదంతంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి 25 వేల చొప్పున రెండు కుటుంబాలకు 50 వేలు ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతుల కుటుంబీకుల్లో అర్హులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయిస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తల్లిదండ్రులకు తీరని బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించిన "పెద్దల నరసింహ"

### పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 30:



కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదో వార్డు మహాత్మా గాంధీ నగర్ కు చెందిన ఐదు మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరిగిందని, తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దల నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దల నరసింహ మాట్లాడుతూ... గాంధీనగర్ కు చెందిన 1) అనంతమ్మ. 2) రామలింగప్ప, 3) నాగమణి, 4) నరసమ్మ, 5) మల్లమ్మ లకు కంటి చూపు మందగించడంతో తమ దృష్టికి వచ్చిందని, తక్షణమే ఎం.ఎస్ రెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరిగిందని అన్నారు. 5వ వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, ఎంతో మందికి సేవ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెద్దల నరసింహ తెలిపారు.



## జనవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

పెద్దవంగర(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ) ఆగస్టు 30




మండలం కేంద్రంలోని అవుతాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ లక్ష్మి నరసింహ హాస్పటల్ వారి సాహకరంతో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఉపేందర్ సీజనల్ వ్యాధుల పట్ల జగ్రత్తగా ఉండాలని చుట్టూ ప్రక్కల పరిసరాలు శుభ్రంగా పాటించాలి అని చెప్పారు.డాక్టర్ నిఖిల్ పరీక్షలు చేసి ఉచితంగా 160 మందికి మందులు పంపిణి చేసారు.. వారి యొక్క విలువైన సమయం ఇచ్చి వైద్యం చేయడం గోప్ప అవకాశం మనం సద్వినియోగం చేసుకొవాలని జన వికాస కో ఆర్డినేటర్ వై.రమ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో జె. శైలజ ఎం. శ్రీభారాణి గ్రామ విలెజ్ లీడర్ సులోచన దేవి, గ్రామ పంచాయతీ కారోబార్ యాకుబ్ పాషా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు వైభవంగా వెండి కవచ అలంకరణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవార్లకు శుక్రవారం వెండి కవచ అలంకరణ మహెూత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్ తెలిపారు. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని వాసవి మాత సహిత శ్రీ లక్ష్మీ, శ్రీ సరస్వతీ మాత అమ్మవార్లకు వెండి చీరలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల సమయంలో ముగ్గురు అమ్మవార్లకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సుమారు 20 కేజీల వెండితో స్వర్ణకారుల చేయించిన ముగ్గురు అమ్మవార్లకు వెండి కవచాలను తొలగించి ఆలయం వరకు శోభాయాత్రగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన అరుదుగా లభించే కదంబ పుష్పాలు, కల్వ పూలచే అలంకరించి పూజలు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా అష్టలక్ష్మి మండపాల అలంకరణ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన వారు వాసవి మాత సహిత అష్ట లక్ష్మీ మండపాలను రకరకాల పుష్పాల చే అలంకరణ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మండపాల అలంకరణ దాత విశ్వనాథం లక్ష్మీ వెంకటరమణ అల్పాహార దాతలు మేడిశెట్టి జ్యోతి శ్రీనివాసులు, గుంత సహన సురేష్, ఎమ్మెల్యే సతీమణి కవిత ఆలయ కమిటీ సభ్యులు గుంత మల్లేష్ విశ్వనాథం గంగాధర్, భీమ బాలకృష్ణ కండే నరేష్ అర్థం అనిత పాల్గొన్నారు.